నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం,
డిసెంబరు 01
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

# తుఫాన్ ముసురేసింది



- ఇబ్బందుల్లో రైతాంగం
- వంటను కాపాడుకునేందుకు ఇబ్బందులు
- నేల వాలుతున్న వరి
- కళ్ళల్లో ధాన్యం

గుంటూరు జిల్లాలో తుఫాన్ ప్రభావం కారణంగా శనివారం అక్కడక్కడా వర్షాలు కురిశాయి. దీంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరిశీలిస్తే.ఇప్పటికే సగం వరికోతలు పూర్తయ్యాయి. ఇంతలో ఈనెల 26 నుంచి వాయగుండం ప్రభావంతో వర్షాలు పడతాయని వాతావరణశాఖ ప్రకటించడంతో రైతులు అప్రమత్తమయ్యారు. రోడ్డుకు దగ్గరలో ఉన్న వరి పంటను యంత్రాలతో కోసి రైతులు ధాన్యం తీసుకుంటున్నారు. కొంతమంది రైతులు చేలలోనే ఉంచి పట్టాలు కప్పి కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉండగా శనివారం సాయంత్రం నుంచి జల్లులు ప్రారంభం కావడంతో ఏం చేయాలో పాలు పోక రైతులు ఆందోళనకు గురవుతున్నారు.....

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో తుఫాన్ ప్రభావం కారణంగా శుక్రవారం అక్కడక్కడా వర్షాలు కురిశాయి. ఇప్పటికే సగం వరికోతలు పూర్త య్యాయి. ఇంతలో ఈనెల 26 నుంచి వాయగుండం ప్రభా వంతో వర్షాలు పడతాయని వాతావరణశాఖ ప్రకటించడంతో రైతులు అప్రమత్తమయ్యారు. పండిన చేనును కోతపట్టడం మానేశారు. వార్త 3 లో...

# మన యువతే మన భవిష్యత్తు

## : మాజీ రాష్ట్రపతి రామ్ నాధ్ కోవింద

- 42 బంగారు పతకాలు.
- 37 రజిత పతకాలు.
- 166 మంది పి. హెచ్. డి
- 604 మంది పస్ట్ గ్రాడ్యుయేషన్
- 3936 అండర్ గ్రాడ్యుయేషన్



మంగళగిరి మేజర్ న్యూస్: కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ 14వ స్నాతకోత్సవం శనివారం నాడు వడ్డేశ్వరంలోని వర్శిటీ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. భారత మాజీ రాష్ట్రపతి రామ్ నాధ్ కోవింద్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా హాజరయి విద్యార్దులకు డిగ్రీలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి రామ్ నాధ్ కోవింద్ మాట్లాడుతూ తనను కెఎల్ వర్శిటీ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు ఆనందంగా ఉందన్నారు. యువతే మన భవిష్యత్తు అని అన్నారు. ముఖ్యంగా మనదేశంలో ఉన్న యువతకు శారీరక దృఢత్వం అవసరమన్నారు. యోగా , ప్రాణయామం, వ్యాయామం లాంటి కసరత్తులు చేస్తూ యువత ఎప్పుడూ దృడంగా ఉండాలన్నారు. విద్య వలన వినయం వస్తుందన్నారు. వినయం మనిషిని ఉన్నత స్థాయికి తీసుకువెళుతుందన్నారు. 21వ శతాబ్దంలో కేవలం డిగ్రీ ఉంటే సరిపోదన్నారు. డిగ్రీతో పాటు నైపుణ్యాలు నేటి యువతకు అవరసమని పేర్కొన్నారు. ప్రపంచం నూతన ఆవిష్కరణలతో దూసుకుపోతుందన్నారు. అందుకు భారత యువత కూడా ఏమాత్రం తీసిపోదన్నారు. నిత్యం నేర్చుకునే తత్వమే అత్యంత శక్తివంతమైన ఆయుధమని అన్నారు. చదువుకునేందుకు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారు ఎంతో మంది ఉండి ఉంటారని,

మిగతా 6 లో...

# నేడే ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం..

- ఎయిడ్స్ ఎలా వ్యాప్తి చెందుతోంది.
- లక్షణాలు ఇలా ఉంటాయి
- జాగ్రత్తగా ఉంటే నివారణ ఒక్కటే మార్గం

ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఎయిడ్స్ మహమ్మారిని నివారించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహణలో తమ వంతు బాధ్యతలు నిర్వర్తిస్తామని చెప్పడమే కాకుండా గుంటూరు నగరంలోని శివాలయం సెంటర్లో ఆధునిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నాణ్యమైన వైద్యమును తక్కువ ఖర్చుకే అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్ వి ప్రత్యుష్ ఎంబిబిఎస్, ఎండి,చెస్ట్, ఎఫ్ ఐ డి, ఎఫ్ సి సి, ఎఫ్ సి సి ఎం అలాగే డాక్టర్ కె శిల్పా సింధూర ఎంబీబీఎస్, ఎంఎస్ ( ఓ బి సి ) ఎఫ్ ఎం ఏ ఎస్, డి ఎం ఏ ఎస్, యాప్రోస్కోపిక్, ఇన్ఫిటిలిటీ స్పెషలిస్ట్, ఎఫ్ ఐ డి, ఎఫ్ సి సి, ఎఫ్ సి సి ఎం లు నేటి దినపత్రిక సూర్య ప్రతినిధికి ఎయిడ్స్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పలు సూచనలు, సలహాలను ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం పరిష్కరించుకొని పాటక లోకానికి అందించారు. వారి మాటల్లోనే...





వార్త 3 లో...

## బాలికోన్నత పాఠశాలలో ఘనంగా గురజాడ వర్ధంతి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల బాలికో న్నత పాఠశాలలో శనివారం కవి రచయిత గురజాడ అప్పారావు వర్ధంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శానంపూడి శోభాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు విశ్రాంతి ఉద్యోగి లలితానంద ప్రసాద్, బి.కృష్ణ పాల్గొని గురజాడ రచించిన పలు రచనలను విద్యార్థులనులకు వివరించారు .పుత్తడిబొమ్మ పూర్ణమ్మ నాటకాన్ని బాలికోన్నత పాఠశాల విద్యార్థు నులు ప్రదర్శించగా వక్తల ప్రశంసలు అందుకున్నారు. తదుపరి వక్తలను ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులనులు తదితరులు పాల్గొన్నారు

# చిరుధాన్యాలతో ఆరోగ్యకర జీవనం

### - రైతు ఫౌండేషన్ ఛైర్మన్, పద్మశ్రీ వెంకటేశ్వరరావు






మంగళగిరి, మేజర్ న్యూస్ : చిరుధాన్యాలైన రాగులు కొర్రలు అరికెలతో తయారుచేసిన ఆహారంతోనే ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని గుంటూరు రైతు ఫౌండేషన్ ఛైర్మన్ మరియు పద్మశ్రీ ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఏపీ ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ విద్యార్థులు శనివారం కొర్నేపాడులోని రైతు నేస్తం ఫౌండేషన్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో కొనసాగుతున్న సేంద్రియ వ్యవసాయ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు యూనివర్సిటీ విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను వివరించారు. గోవుల సంరక్షణ ప్రకృతి వ్యవసాయం సేంద్రియ ఎరువుల తయారీ వ్యవసాయ యాంత్రీకరణ ప్రకృతి ఉత్పత్తుల తయారీ వంటి ఆసక్తికర అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు సేంద్రియ పద్ధతులతో సాగవుతున్న వివిధ రకాల పంటలను పరిశీలించారు. దేశవ్యాప్తంగా చిరుధాన్యాలపై విద్యార్థులు రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రఖ్యాత శాస్త్రవేత్త మిల్లెట్ రాంబాబు విద్యార్థులతో ముచ్చటించారు చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు. ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వందన స్వామి రైతు ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు డాక్టర్ ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు మిల్లెట్ రాంబాబు లను సత్కరించి జ్ఞాపకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు ఫౌండేషన్ కోఆర్డినేటర్ సాంబశివరావు, ఎస్ ఆర్ యూనివర్సిటీ మీడియా మేనేజర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాలలో ఎన్టీఆర్ భరోసా పంపిణీ

### - ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల నగదు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం దుగ్గిరాల మండలంలో అధికారులు నిర్వహించారు.ఇంటింటికి వెళ్లి నగదను స్వయంగా పెంచిన దారులకు అందజేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు సంబంధించిన పెన్షన్లను అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం ఒకటో తారీకు ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించడం జరిగిందని ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు నగదు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం 8,368 మంది పెన్షన్ దారులకు తొలి రోజునే పంపిణీ చేసినట్లు తెలిపారు. పింఛన్ తీసుకోని వారు ఎవరైనా ఉంటే మూడు నెలల వరకు గడువు ఉంటుందని, ఒకేసారి సచివాలయ సిబ్బంది చేత పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మొత్తం ప్రతినెల మండలంలో మూడు కోట్ల 84 లక్షల 91,500 రూపాయలుపంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ శ్రీనివాసరావు తెలిపారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కమిషనర్ శ్రీధర్



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణం ప్రతి వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, లబ్ధిదారుల గృహాలకు నేరుగా వెళ్లి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ పంపిణీ చేసిన పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్. ఒక్క రోజు ముందుగానే డిసెంబర్ నెల పెన్షన్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం, పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది. పేదల సేవలో రూ. 4 వేల ఎన్టీఆర్ భరోసా పింఛన్. రేపు ఒకటో తారీఖు సెలవు దినం కావడంతో, ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కూటమి ప్రభుత్వం లబ్ధిదారు లకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడంలో ముందడుగు వేస్తుంది. రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో మొత్తాన్ని ఒకేసారి చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం వెసులు బాటు కల్పించింది. ఈ కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, మునిసిపల్ ఆఫీస్ స్టాఫ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'గురజాడ'కు ఘన నివాళి



నూజెండ్ల మేజర్ న్యూస్:-మండలంలోని పెద్దవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రముఖ కవి, సంఘసంస్కర్త గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ "దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అని ఎలుగెత్తి చాటిన తెలుగు వైతాళికుడు గురజాడ అప్పారావు. బాల్య వివాహాలు, కన్యాశుల్కం వంటి దురాచారాలను ఎదిరించిన గొప్ప సంఘసంస్కర్త గురజాడ అంటూ అప్పారావు జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. నాలుగో తరగతి విద్యార్థులు గురజాడ అప్పారావు దేశభక్తి గేయాలను ఆలపించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒకరోజు ముందే పింఛన్ల పంపిణీ

### - సిఎం చంద్రబాబు సమర్ధతకు నిదర్శనం

### - లబ్దిదారులకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి, మేజర్ న్యూస్: ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒకరోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సీఎం చంద్రబాబు సమర్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. డిసెంబర్ 1 ఆదివారం కావడంతో వృద్ధులు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, ఒంటరి మహిళలు, ఆయా వ్యాధుల చేత బాధింపబడేవారు ఇబ్బంది పడకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం ఈ ముందస్తు ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కన్నా పట్టణంలోని 31వ వార్డులో లబ్ధిదారుల గృహాలకు నేరుగా వెళ్లి,పెన్షన్ల పంపిణీ చేశారు.గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం, పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో మొత్తాన్ని ఒకేసారి చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న ప్రభుత్వ అధికారులు, మరియు రాష్ట్ర, నియోజకవర్గ, పట్టణ, వార్డు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుఫాన్ అలజడి

అప్పటి వరకు కోతపట్టిన వరిని గాలిబడిపెలు పెట్టుకున్నారు. అయితే 26, 27 తేదీల్లో చినుకులు పడకపోవడంతో గురువారం నుంచి తిరిగి కోతకు సిద్ధపడ్డారు. ఈ రెండు రోజులు కోసిన వరి చేను ఇప్పుడు పొలంలో ఉంది. కోతకు సిద్ధంగా ఉన్న పంట కూడా బాగా పండి ఉంది. తుపాన్ కారణంగా గాలులకు కంకికి ఉన్న ధాన్యం నేలరాలుతోంది. ఇప్పుడు చినుకులు పడితే ధాన్యం పాడుతుంది. తడిస్తే నష్టపోక తప్పదని రైతులు భయపడుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం జిల్లాలో రైతులకు వణుకు పుట్టిస్తోంది. శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు మండలాల్లో తేలికపాటి వర్షాలు కురిశాయి. చేతికందివచ్చిన పంటను కాపాడుకోవాటానికి తీవ్రంగా శ్రమించారు. కొన్ని మండలాల్లో పంట కోత చివరిదశలో ఉంది. ఈ ఏడాది ఉమ్మడి. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ సీజన్‌లో దాదాపు 166 లక్షల హెక్టార్లలో వరి పంట సాగుచేశారు. గత 15 రోజులుగా రైతన్నలు పంట కోతలు, తరలింపు, నూర్పిళ్లలో నిమగ్నమయ్యారు. అయితే తుఫాను హెచ్చరికల నేపథ్యంలో వారిలో ఆందోళన మొదలైంది. కొన్నిచోట్ల పంట కోత నిలిపివేయగా, కొన్నిచోట్ల కోసిన పంటను పొలాల్లోనే కుప్పలు పెట్టారు. నూర్పిడి చేసిన ధాన్యం సురక్షిత ప్రాంతానికి చేర్చి టార్పాన్లు కప్పారు. జిల్లాలో 63 శాతం మాత్రమే వరికోతలు అయ్యాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. డెల్టా లోని తెనాలి డివిజన్‌లో వ్యవసాయశాఖ అధికారులు తుఫాను ప్రభావాన్ని రైతులకు హెచ్చరిస్తున్నారు

ఈ నేపథ్యంలో చాలామంది రైతులు వరి కోతలు ఆపేసుకున్నారు. మరికొందరు పొలాల్లోనే ధాన్యం కుప్పలుగా పోసి టార్పాలిన్లు కప్పారు. వారం ముందే రైతులను అప్రమత్తం చేస్తున్నా కొంతమంది వరి కోతలు కోస్తూనే ఉన్నారు. బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా అలజడిగా మారింది. శనివారం.ఉదయం నుంచి అడపాదడపా జల్లులు పడడం సాయంకాలం నుంచి ఏకధాటిగా క కురవడం మొదలైంది. సముద్రం ఉధృతంగా మారుతున్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది. పలు తీరాల్లో 70నుంచి 80అడుగుల వరకు సముద్రం ముందుకు వచ్చింది. చల్లని గాలులు వీయడం.. దీనికితోడు శీతాకాలం కావడంతో ప్రజలు చలితో వణికి పోతున్నారు. మత్స్యశాఖ అధికారులు తీరంలో హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు సముద్రంలో వేటకి వెళ్లరాదని, వేట సామగ్రి సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచించారు

## • నేలవాలిన వరి పంట



ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి పంటను విస్తారంగా సాగు చేశారు. నాట్లు నుంచి ఆరుగాలం శ్రమించి కంటికి రెప్పలా పైరును కాపాడుకున్నారు. ఈ సారి వాతావరణం అనుకూలించడంతో పంట బాగా పడిందని, 35 నుండి 40 బస్తాల ధాన్యం చేతికొస్తుందని అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఏర్పడిన అల్పపీడనం ద్రోణి ప్రభావంతో ముసురు చుట్టేసింది. శనివారం నుండి చెదురు మొదలుగా వర్షాలు కురవడంతో రైతులు విషాదంలో మునిగిపోయారు. చేతికొచ్చిన పంట నోటికి అందేసరికి వర్షం తన్నుకుపోతోందని రైతులు వాపోతున్నారు దీంతో వాయుగుండంతో వరి రైతుల్లో అలజడి సృష్టిస్తోంది.

ఈ ఏడాది ఖరీఫ్‌లో ఉమ్మడి జిల్లాలో వరి సాధారణ సాగు విస్తీర్ణం దాదాపు166. లక్షల. హెక్టార్లలో సాగు చేశారు. ముందస్తుగా నాట్లు వేసిన ప్రాంతాల్లో ఇప్పటికే కోతలు జరుగుతున్నాయి. పొలంలోనే ధాన్యరాశు లు ఉన్నాయి. వాన రాకతో చేలో ఉన్న వడ్లు తడవకుండా హడావుడిగా టార్పాలిన్ పట్టలు కప్పుతున్నారు. యంత్రాలతో నూర్పిడి చేయడంతో వరి గడ్డి తడిసిపోతోంది. మరో రెండు రోజులు పాటు వర్షం కురిస్తే పశువుల మేతకు కూడా గ్రాసం పనికొచ్చే పరిస్థితి ఉండదు. గతేడాది కేసీ కాలువకు అధికారికంగా సాగునీరు విడుదల చేయలేదు. ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో కేసీ కాలువకు సాగునీటిని వదిలారు. రైతులు నాట్లు వేసిన అనంతరం ఇప్పటిదాకా పంటలను కాపాడుకున్నారు. ఈ దఫా ఎకరాకు సగటున 33 నుంచి 36 బస్తాలు (మూట 76 కిలోలు) దిగుబడి వస్తుందని అంచనా వేశారు. కొన్నిచోట్ల కోతలు మొదలయ్యాయి. ధాన్యాన్ని పొలం నుంచి తరలించడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు.

## • నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో చిరుజల్లులు కురుస్తున్నాయి. ముసురు కప్పేసింది. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు రావు. భారీ వర్షాలు కురిస్తే పంటలకు నష్టం జరిగే అవకాశం ఉంది. పొలంలో నీరు నిల్వ లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. తెగుళ్లు, పురుగులు ఆశిస్తే వెంటనే సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

# నేడే ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం..

**గుంటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్**

ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచడం, ఎయిడ్స్ వ్యాధితో మరణించినవారిని స్మరించు కోవడం, ఎయిడ్స్ వ్యాధి కారక హెచ్ఐవీకి వ్యతిరేకంగా పోరాడడం కోసం ఈ రోజును కేటాయించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటిసారిగా 1988లో ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించింది.

## ■ ఎయిడ్స్ అంటే..

హ్యూమన్ ఇమ్యునో డెఫిషియెన్సీ వైరస్ (హెచ్ఐవీ) ద్వారా ఎయిడ్స్ వస్తుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తుల్లో రోగ నిరోధక శక్తి క్షీణిస్తుంది. రోగ నిరోధక శక్తి క్షీణించడం అంటే.. మనకి అనారోగ్యాన్ని కలిగించే అంటు వ్యాధులతో పోరాడే శక్తిని మన శరీరం కోల్పోతుంది. ముఖ్యంగా సీడీ 4 అనే రోగనిరోధక కణాలను ఈ వైరస్ చంపేస్తుంది. దీనివలన వివిధ వ్యాధులు సోకి మరణం సంభవించే అవకాశం ఉంటుంది.

## ■ లక్షణాలు...

ఈ వ్యాధి లక్షణాల్లో మొదటగాకనిపించేది గొంతు నొప్పి, అలసట, జ్వరం, ఫ్లూ. ఆకస్మికంగా బరువు తగ్గడం కూడా ఎయిడ్స్ ప్రమాదకరమైన సంకేతాల్లో ఒకటిగా చెబుతారు. వీటితో పాటు రాత్రిపూట చెమటలు బాగా పట్టడం కూడా వ్యాధి లక్షణాలలో ఒకటి. తరచూ రాత్రి వేళ చెమటలు అధికంగ పడితే ఖచ్చితంగా వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. హెచ్ఐవీ పాజిటివ్ ఉన్న వారి కండరాల్లో నొప్పి అధికంగా ఉంటుంది. ఇక హెల్త్ లైన్ ప్రకారం జననేంద్రియ భాగాల్లో తరచూ పుండ్లు రావడం కూడా ఎయిడ్స్ లక్షణాల్లో ఒకటి. చర్మం మీద తరచుగా దద్దు వచ్చి, తగ్గకపోతే తప్పనిసరిగా వైద్యుల్ని సంప్రదించాలి.

## ■ హెచ్ఐవి ఎయిడ్స్ గా ఎలా మారుతుందంటే..

తల్లి పాలు, యోని, మల ద్రవాలు, రక్తం ద్వారా హెచ్ఐవీ వ్యాపిస్తుంది. జీవితకాలం పాటు ఉండే ప్రక్రియ. దీనిని నయం చేయలేము. కానీ సరైన చికిత్స, నిర్వహణతో హెచ్ఐవీ సోకిన వ్యక్తి చాలా సంవత్సరాలు బతికే అవకాశం అయితే ఉంది.

## ■ 15-48 వయస్సు వారే అధికం...

మన దేశంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి బారిన పడుతున్న వారిలో ఎక్కువగా 15 నుంచి 48 సంవత్సరాల లోపు వారే ఉండటం ప్రధానంగా ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా.. ప్రతి వంద మంది గర్భిణీల్లో ఒకరికి హెచ్ఐవీ లక్షణాలు ఉన్నట్లు వైద్య పరీక్షలు ధృవీకరిస్తున్నాయి. అలాగే.. ఇటీవలి కాలంలో ఈ వ్యాధి బారిన పడుతున్న వారిలో 14-24 సంవత్సరాల యువతీ యువకులు ఉన్నారని వెల్లడైంది. ఇందుకు ప్రధాన కారణం విచ్చలవిడి శృంగారమేనని తేలింది.

## ■ లెక్కల్లో హెచ్ఐవీ బాధితులు...

2021 చివరి నాటికి, ప్రపంచవ్యాప్తంగా 38.4 మిలియన్ల మంది హెచ్ఐవి - పాజిటివ్ వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. వారిలో 25.6 మిలియన్ల మంది ఆఫ్రికన్ రీజియన్లో నివసిస్తున్నారట. అయితే యూకే లో 4,139 మంది వ్యక్తులు ప్రతి సంవత్సరం హెచ్ఐవి పాజిటివ్ గా నమోదవుతున్నారని ఓ సర్వే చెబుతోంది. వారిలో చాలా మందికి వ్యాధి లక్షణాలతో పాటు, పక్షపాతం ఉండడం సర్వసాధారణంగా మారిపోతున్నట్లు తెలిపింది. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని భారతీయ సంస్కృతి సాంప్రదయాలను అద్దం పడుతూ మన జీవన విధానం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. పాశ్చత్య సంస్కృతి పెను ప్రమాదాలకు దారితీస్తుందని వాటిలో మంచిని మాత్రం స్వీకరించాలని సూచించారు.

## మండలంలో 95 శాతం పించన్ల పంపిణీ



**మాచవరం మేజర్ న్యూస్**

డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం పింఛన్ల పంపిణీ చేసింది. మాచవరం మండలంలో తొలిరోజే 95 శాతం పింఛలను పంపిణీ చేశామని ఎంపీడీవో కే శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఉదయం 5 గంటల నుండి నుండే ప్రారంభమైన సామాజిక పింఛన్ల పంపిణీలో సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఇతర పెన్షన్లను అందజేశారన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమం పర్యవేక్షణకు అధికారులను ఏర్పాటు చేసి త్వరగా మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం పూర్తి చేసేలా ఆయన పర్యవేక్షణ చేశారు. కూటమి నాయకులు కూడా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటూ మాచవరం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్లా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ అందరూ సకాలంలో తీసుకునే విధంగా కృషి చేస్తున్నారు.

## సర్టిఫికెట్లు పోయినవి

**బొల్లాపల్లి మండలం హనుమాపురం గ్రామానికి చెందిన దుమావతు రవీంద్ర బాబు నాయక్, తండ్రి శ్రీను నాయక్‌కు సంబంధించిన పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు హనుమాపురం నుండి బొల్లాపల్లి వస్తుండగా మార్గం మధ్యలో పోయినవి. దొరికినవారు దయ చేసి ఈ సెల్ నెంబర్‌ను సంప్రదించ గలరు.**

**9182702346**

# నకరికల్లులో ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ



నకరికల్లు, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ భరోసా పింఛన్ శనివారం ఉదయం ఐదు గంటలకే పంపిణీ కార్యక్రమం నిర్వహించిన అధికారులు ప్రతి అవ్వ తాత ముఖంలో చిరు నవ్వు కూటమి ప్రభుత్వం లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ యువజన నాయకులు నాగుల్ మీరా అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి ఒకేసారి వేయి రూపాయలు పెంచడం కూటమి ప్రభుత్వం ప్రచారం నుండే మొదలైన అప్పటినుండి ఒకేసారి అవ్వ తాతలకు అందించడం కూటమి ప్రభుత్వానికి సాధ్యమైందని ఆయన అన్నారు. ఒకటవ తేదీ ఆదివారం అవటం వలన ఒక్కరోజు ముందుగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సత్తనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు, సచివాలయం సిబ్బందితో కలిసి గడప, గడపకు వెళ్లి లబ్దిదారులకు ఫెంక్షన్ ఇవ్వటం జరిగిందని తెలుగుదేశం పార్టీ యువజన నాయకులు షేక్ నాగుల్ మీరా తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కె.వి ప్రసాద్. టిడిపి కార్యకర్తలు షేక్ సుభాని.షేక్ అబ్దుల్. సయ్యద్. వాలి జనసేన పార్టీ నాయకులు హర్ష నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ డెవలప్మెంట్‌లో పీహెచ్‌డి ప్రధానం



ఏఎన్‌యు/ పెదకాకాని, మేజర్ న్యూస్ :- ఆచార్య నాగార్జున విశ్వ విద్యాల యంలోని రూరల్ డెవల ప్మెంట్ విభాగంలో ప్రకాశం జిల్లా లోని గిరిజన మహిళల యొక్క సామాజిక, ఆర్థిక స్థితిగతులపై సుదీర్ఘమైన పరిశోధనలు చేసినం దుకు గాను గోచిపాతల ప్రవీణ్ కు పిహెచ్. డి. ప్రధానం చేసినట్లు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. ప్రవీణ్‌కు పరిశోధనలో పర్యవేక్షకు లుగా ఆచార్య కే. సోమశేఖర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా అధికారులు విభాగం అధ్యాపకులు పరిశోధకులు ప్రవీణ్‌కు అభినందనలు తెలియజేశారు.

# పెన్షన్ల పంపిణీలో కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి.



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : చిలకలూరిపేట పట్టణంలో నూతనంగా నిర్మించనున్న పోస్ట్ ఆఫీసు శంఖు స్థాపన కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్థానిక సుబ్బయ్య తోట ప్రాంతంలో పలువురు వృద్ధులకు, వితంతువుల ఇళ్ల వద్దకు వెళ్లి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ పెన్షన్ అందజేశారు. ఈ సంధర్భంగా పెమ్మసాని చంద్ర శేఖర్ లబ్దిదారులతో మాట్లాడుతూ,1 వ తేది రాక ముందే ఆదివారాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక రోజు ముందే పెన్షన్లు పంపిణీ చేయడం అలానే 3 నెలల పెన్షన్ ఒక్కసారి ఇవ్వటం ఈ ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని తెలిపారు. 4000 కు పెన్షన్ పెంచడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని పలువురు పెమ్మసాని చంద్ర శేఖర్ కు తెలియజేశారు. అనంతరం శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చిలకలూరిపేట రూరల్ మండలం మనుకోండవారిపాలెం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలువురికి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, మానం వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా, తోట రాజా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పారిశుధ్య మెరుగుదలకు చర్యలు



తెనాలి, మేజర్ న్యూస్ : పట్టణంలో పారిశుద్ధ మెరుగుదలకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకున్నామని మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక చెప్పారు. పట్టణం లోని 30వ వార్డులో పారిశుద్ధ పనులను ఆమె శనివారం పరిశీలించారు. శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ జయపాల్ ,మునిసిపల్ అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి,అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్ కుమార్,మునిసిపల్ ప్రజారోగ్య అధికారిణి హెలెన్ నిర్మల, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వాస్తవాలకు ప్రతిబింబంగా ఫోటోగ్రఫీ నిలవాలి

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఇన్చార్జి చైర్మన్ రామ మోహన్ రావు వెల్లడి




ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్:-ఫోటోగ్రఫీ రంగం ఎంతో అభిలాషతో కూడుకున్నదని అభిలాషకు తగినట్లుగా వాస్తవాలను ప్రతిబింబిం చేలా ఫోటోలు ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఇన్చార్జి చైర్మన్ ఆచార్య కె .రామ్మోహన్ రావు అన్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్, ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా, ఆచార్య నాగార్జున విశ్వవి ద్యాలయ జర్నలిజం విభాగాలు సంయుక్తంగా 132వ ప్రపంచ పిక్టోరి యల్ ఫోటోగ్రఫీ దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జర్నలిజం విభాగం ఇన్చార్జి కోఆర్డినే టర్ డాక్టర్ జయ గోవింద బాబు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామ్మోహన్ రావు మాట్లా డుతూ ఫోటోగ్రఫీ రంగం వయసుకు సంబంధం లేకుండా ఆసక్తి పెరుగు తుందన్నారు. ఫోటోల ద్వారా గతాన్ని భవిష్యత్తును తెలుసుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. మారు తున్న కాలానికి అనుగుణంగా సాంకే తికత అందిపుచ్చుకొని తదనగుణంగా నూతన పద్ధతుల్లో ఫోటోగ్రఫీ రావడం చూస్తున్నమన్నారు.

ఆలోచనత్మక దృష్టితో ఫోటోలను తీయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్ కుమార్ మాటా డుతూ విశ్వవిద్యాలయంలో ఫోటోగ్రఫీకి సంబంధించి కూడా కోర్సులు అందు బాటులో ఉన్నాయని విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పి పి ఎస్.పాల్ కుమార్, ఫోటోగ్రఫీ అధ్యాప కులు శ్రీనివాసరెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వెంకటరమణ తదిత రులు పాల్గొన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా ఫోటోగ్రఫీలో నైపు ణ్యాల ప్రదర్శించిన 25 మందికి బహుమతులు అందజేశారు.

# హెచ్ఐవిపై అవగాహన ర్యాలీ







వినుకొండ మేజర్ న్యూస్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం డిసెంబర్ 1:12:2024 తేదీన పురస్కరించుకొని వినుకొండ స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో సూపర్డెంట్ రాజాక్ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ పురవీధుల్లో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ రాజాక్ మాట్లాడుతూ హెచ్ఐవి పేషెంట్లకు సంబంధించి వారికి గల హక్కులను వివక్షతను తొలగించే పలు సామాజిక విషయాల గురించి అవగాహన కల్పించారు.హెచ్ఐవిని నిర్మూలించడంలో ప్రజల యొక్క బాధ్యతను తెలియజేశారు. అదేవీదంగా ప్రతిరోజు క్రమం తప్పకుండ మెడిసిన్ వాడినట్లయితే వారి యొక్క జీవిత కాలాన్ని పెంచుకోవచ్చు అని వివరించడం జరిగేంది. తరువాత ఐ. సి. టీ. సి కౌన్సిలర్ కె. సురేష్, మాట్లాడుతూ హెచ్ఐవిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని వివరించటం జరిగింది.తల్లి నుండి బిడ్డకు హెచ్ఐవి రాకుండా ఏ లాంటి జాగర్తలు తీసుకోవాలి, బిడ్డకు తల్లి పాలు తాగించటం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరిగి పిల్లవాడు ఆరోగ్యంగా ఉంటాడని వివరించడం జరిగినది.

## పిడుగురాళ్లకు జిల్లా పరిషత్ నిధులు ఇవ్వండి

– పిడుగురాళ్ల జడ్పీటిసి జంగా వెంకట కోటయ్య



పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ : గుంటూరు లోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో 1 వ స్థాయి సంఘ సమావేశంలో పిడుగురాళ్ల మండలం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని చైర్మన్ హెని క్రిస్టినా దృష్టికి తీసుకొని వచ్చారు. పిడుగురాళ్ల జడ్పీటీసీ జంగా వెంకటకోటయ్య ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్లలో జిల్లా పరిషత్‌కు సంబంధించి పనులు చాలా పెండింగ్ ఉన్నాయని ఆ పనులకు తక్షణమే నిధులు విడుదల చేయాలనీ పిడుగురాళ్లలో జిల్లా పరిషత్ ద్వారా జరగవలసిన పనులు గురించి సమావేశంలోఆయన కోరారు.

## మాదిగల వన సమారాధన



వినుకొండ మేజర్ న్యూస్ : మాదిగల కార్తీక పౌర్ణ సమ్మేళనానికి పల్నాడు జిల్లా కోటప్పకొండ దగ్గర మాదిగల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన లిట్ క్యాప్ ఇండస్ట్రీ చైర్మన్ పిల్లి మాణిక్యాల రావు, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి సాతులూరు కుమార్ మాదిగల కార్పొరేషన్ డైరెక్టర్ వీరికి సన్మానం జరిగింది. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, వినుకొండ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గర్నెపూడి ఈశరయ్య, నూజెండ్ల మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టెంపూడి భర్న,వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులు అధికార ప్రతినిధి అమర్తపూడి కోటేశ్వరరావు, త్రిపురాపురం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుంజరి పున్నయ్య ,మాచిపోగు మరియు బాబు, బిజినేపల్లి బాబు (యూనిట్ ఇన్చార్జి నాగిరెడ్డిపల్లి) తదితరులు పాల్గొన్నారు.

## ముప్పాళ్ళలో 95 శాతం పింఛన్ల పంపిణీ

ముప్పాళ్ళ మేజర్ న్యూస్: డిసెంబర్ ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే కూటమి ప్రభుత్వం పింఛన్ల పంపిణీ చేసింది. ముప్పాళ్ళ మండలంలో తొలిరోజే 95.26% పింఛలను పంపిణీ చేశామని ఎంపీడీవో పి జె విలియమ్స్ తెలిపారు. శనివారం ప్రాత :కాలం నుండే ప్రారంభమైన సామాజిక పింఛన్ల పంపిణీలో సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ఇతర పింఛన్లను అందించారు మండలంలో 6118 పింఛన్లు మంజూరు కాగా వీటిలో 5825 పింఛన్లు పంపిణీ చేశామని ఇంకా 293 మందికి అందించాల్సి ఉందని ఆయన వివరించారు. ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో విలియమ్స్, తహసిల్దార్ భవాని శంకర్, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు భత్తుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు



సామాజిక-ఆర్థిక సాధికారతపై వ్యవస్థాపకత యొక్క ప్రభావం' అనే అంశంపై

## నజ్మకు డాక్టర్ పట్టా



గుంటూరు, మేజర్ న్యూస్ : శ్యామలనగర్ వాస్తవ్యురైన నజ్మ, ఏలూరులోని సెయింట్ థెరీసా మహిళా కళాశాల, పీ.జీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ 2021-2022లో విభాగాధిపతిగా తన విధులు నిర్వహించి డాక్టర్ బి.ఆర్



అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్రంలో పీ.హెచ్.డీ ని పూర్తి చేశారు. 'పశ్చిమగోదావరి జిల్లా మహిళా పారిశ్రామిక వేత్తల సామాజిక-ఆర్థిక సాధికారతపై వ్యవస్థాపకత యొక్క ప్రభావం' అనే అంశంపై పరిశోధనా గ్రంధాన్ని సమర్పించి నందుకు గాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టర్ పట్టాను ప్రకటించింది. విశ్వవిద్యాలయం లోని సామాజిక శాస్త్రాల విభాగం యొక్క డీన్ డాక్టర్ వి. శ్రీనివాస్, అర్థశాస్త్ర విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. కే. కృష్ణారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ ఎల్. సి.మల్లయ్య, అధ్యాపక బృందం, మిత్రులు ఆమెను అభినందించారు.

## శ్రీహరినామ సంకీర్తన బృందంచే సంకీర్తన గానం



తెనాలి, మేజర్ న్యూస్ :స్థానిక నెహ్రూ రోడ్ లోని శ్రీరుక్మిణి సమేత గోవర్ధన స్వామిదేవాలయము, శ్రీఆంజనేయస్వామివారి దేవస్థానంలో శనివారం శ్రీహరినామ సంకీర్తన బృందం వారిచే సంకీర్తనగానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెరవలి వంశీకృష్ణ, అందె బాలచంద్రమౌళి, అందె రాజేశ్వరి, తన్మయి , మాదలనాగ అర్చన, రూపశ్రీ,కొత్తమాసుపుష్పలత, దంటుశర్వాణి,పువ్వాడవిష్ణు ప్రియ,శ్రీపూజిత వేమవరపులక్ష్మి నరసింహారావు,టీవీఎస్ శాస్త్రి, సంకీర్తనలలో పాల్గొన్నారు. శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు లక్ష్మీనారాయణ నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు . ప్రతి శనివారం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానములు సంయుక్త ఆధ్వర్యంలో గోవర్ధనస్వామి దేవాలయం నందు వారం భజన కార్యక్రమం నిర్వహించబడుచున్నది. డిసెంబర్ నెలలో తిరుమలలో ఈ బృందంచే భక్తిరంజనిఉంటుందని గురువు పెరవలి వంశీకృష్ణ తెలిపారు.

## పొలాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి



శావల్యాపురం మేజర్ న్యూస్ పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి మురళి శావల్య పురం లో వరి పంట పొలాలను పరిశీలించారు జిల్లాలో త్వరలో 115 కొనుగోల కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు పంటల సాగు చేసిన రైతులందరూ ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు ఆయనతో పాటు మండల వ్యవసాయ అధికారి రామారావు వీఏఏ వెంకాయమ్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నగర పంచాయతీలో సమస్యలను

## త్వరగా పరిష్కరించండి

-14వ వార్డు కౌన్సిలర్ షేక్ షరీఫ్



దాచేపల్లి, మేజర్ న్యూస్ : దాచేపల్లి నగర పంచాయతీ లో పలు సమస్యలు చర్చించి వాటిని సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు దాచేపల్లి నగర పంచాయతీ ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాచేపల్లి నగర పంచాయతీ చెందిన పోస్ట్ ఆఫీస్ కి కేటాయించిన స్థలాన్ని మరల తీర్మానం చేసి నగర పంచాయతీ భవనం కొరకు తీసుకోవాలి. ఇప్పటి వరకు తాసిల్దార్ కార్యాలయం లో జరిగే గ్రీవెన్స్ సెల్ దాచేపల్లి నగర పంచాయతీలో నిర్వహించాలి. దాచేపల్లి నూర్ మసీదు వద్ద ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలి. నగర పంచాయతీలో కేటాయించిన నిధులు గుత్తేదారులు ద్వారా టెండర్స్ త్వరగా పనులు చేపించాలి. నగర పంచాయతీ కార్మికులకు జీతాలు నెల నెలా చెల్లించేలాగా ఆప్కాస్ లో కార్మికులను చేర్చాలని ఇండిపెండెంట్ కౌన్సిలర్ షరీఫ్ కోరారు. నగర పంచాయతీలో సమస్యలు లేకుండా చూడాలని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్యను కమిషనర్ ను కోరారు. నగర పంచాయతీలో ఏదైనా సమస్య దృష్టికి వస్తే వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు

# ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో రాష్ట్రంలోనే అత్యుత్తమ టిడ్కో గృహ సముదాయంగా చిలకలూరిపేట - టిడ్కో ఛైర్మన్ అజయ్ కుమార్

చిలకలూరిపేట మేజర్ న్యూస్ : రాష్ట్రంలోనే అత్యుత్తమ గృహ సముదాయంగా చిలకలూరిపేట టిడ్కో గృహ సముదాయాన్ని స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో తీర్చిదిద్దు తామని రాష్ట్ర టిడ్కో ఛైర్మన్ అజయ్ కుమార్ తెలియజేశారు. శనివారం ఉదయం టిడ్కో నివాస సముదాయాన్ని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తో కలిసి అజయ్ కుమార్ పరిశీలించడం జరిగింది. అలాగే గృహ సముదాయాలలో నివసిస్తున్న లబ్ధిదారులతో కూడా వారు నేరుగా మాట్లాడి తమ సమస్యలను వివరించడం జరిగింది. మంజూరు పత్రాలు ఉన్నప్పటికీ గృహాలను తమకు అప్పజెప్పడం లేదని కొందరు,తమ పేరుతో మొదట మంజూరు అయిన గృహం ఇప్పుడు మరొకరి పేరు మీద ఉండటం వంటి అంశాలను వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే అసంపూర్తిగా మిగిలిన గృహాల వైపు నుండి పాములు విపరీతంగా వస్తున్నాయని, జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని, వీధి దీపాలు కొన్ని ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని, మౌలిక సదుపాయాల కల్పనలో



భాగంగా పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్ వాడీ కేంద్రం, రేషన్ దుకాణం, ఇక్కడే పెన్షన్లు తీసుకునే వెసులుబాటు వంటి పలు అంశాలను మహిళలు ఏకరవు పెట్టారు. కానీ పేట లో డైనమిక్ శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి, ఈ కొద్ది కాలంలో ఇక్కడ 1500 మంది లబ్ధిదారులు నివాసం ఉండేలా చర్యలు తీసుకున్నారని, రాష్ట్రంలోనే టిడ్కో గృహ సముదాయాల వద్ద పోలీసు ఔట్ పోస్టు పెట్టిన మొదటి పట్టణం చిలకలూరిపేట అని వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొత్తం ఈ గృహ సముదాయాల అంశంపై 3 కమిటీలు వేశామని,నివాస యోగ్యత, చేపట్టాల్సిన చర్యలు పై ఒక కమిటీ, లబ్ధిదారుల పేర్లు మార్పు పై ఒక కమిటీ, ఆర్థిక అంశాలపై ఒక కమిటీ వేశామని వారు తెలిపారు. ఈ సముదాయంలో శాంతి భద్రతల విషయంలో ఎంతో శ్రమించి పని చేస్తున్న పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ ను ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేకంగా అభినందించారు. రానున్న కొద్ది రోజులలో స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలకు కావలసిన ముఖ్య అవసరాలకు చెందిన దుకాణాలను కూడా ఏర్పాటు చేయించబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజా రమేష్,మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ, మున్సిపల్ కమిషనర్ శ్రీ హరిబాబు, టిడ్కో ఎస్.ఈ.డి.ఈ.ఎ.ఈ. లు పాల్గొనడం జరిగింది.



# మన యువతే మన భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి)

అయితే తాను కూడా గ్రామీణ ప్రాంతం నుండే వచ్చానని చెప్పారు. ఉన్నత పాఠశాల విద్య కోసం ప్రతీ రోజు 6 కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లి వచ్చేవాడినని తన బాల్య జీవితాన్ని గుర్తు చేసుకున్నారు.కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ అధ్యక్షులు కోనేరు సత్యన్నారాయణ మాట్లాడుతూ తాము తమ వర్శిటీలో చదువుతున్న విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు తమ విద్యార్థులు వెళ్లి పలు రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోనే అత్యున్నత అంతర్జాతీయ స్థాయి నాణ్యతా ప్రమాణాలు కలిగి ఎ ప్లస్ సర్టిఫికేట్ ఉన్న తమ వర్శిటీ లో విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులు దేశ విదేశాల్లో రు.57 లక్షల రూపాయల జీతాలతో ఉద్యోగాలు సాధించి చరిత్ర సృష్టించారని తెలిపారు. వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ మాట్లాడుతూ 2024 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 4 వేల 7వందల 6 మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నట్లు తెలియచేశారు. ఇందులో 166 మంది పి. హెచ్. డి, 604 మంది పోస్ట్ గ్రాడ్యుయేషన్, 3 వేల 9వందల 36 మంది అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. అలాగే గత విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరచిన 42 మంది విద్యార్థులకు బంగారు, 37 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందించనున్నట్లు ఆయన చెప్పారు. తమ విశ్వ విద్యాలయానికి చెందిన విద్యార్థులు ఆయా విభాగాలలో సుమారు 170కి పైగా జాతీయ, అంతర్జాతీయ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. అందుకుగాను యుజిసి నుండి కెఎల్ యు కు వంద కోట్ల రూపాయల వరకు నిధులు కేటాయించబడినట్లు పేర్కొన్నారు. తమ వర్శిటీ లో 1200 మంది అత్యంత నిపుణులైన అధ్యాపకులు ఉండగా వారిలో 600 మంది వివిద విభాగాలలో డాక్టరేట్ లు సాధించినవారే కావడం విశేషమన్నారు. పలువురు విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో వివిద క్రీడలలో బంగారు, రజిత పతకాలు సాదించి దేశ గర్వపడేలా చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి కోనేరు సత్యన్నారాయణ అధ్యక్షత వహించారు. సంధాత కర్త, వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావులు వ్యవహరించారు. కార్యక్రమంలో కెఎల్ ఇఎఫ్ కార్యదర్శి శ్రీమతి కోనేరు శివకాంచనలత, ఉపాధ్యక్షులు శ్రీ కోనేరు రాజా హరీన్, బోర్డు సభ్యురాలు కోనేరు నిఖిల, అన్ని విభాగాల డీన్లు, డైరెక్టర్ లు, ప్రిన్సిపల్స్, విభాగాధిపతులు పాల్గొన్నారు.

# ఎల్.వి. ప్రసాద్ కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట మేజర్ న్యూస్ మండలంలోని మానుకొండవారి పాలెం గ్రామంలో పార్టీ నేత కల్లి వీరారెడ్డి నేతృత్వంలో ఎల్.వి. ప్రసాద్ నేత్ర వైద్యశాల వారి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సంధర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ కంటి చూపు మానవ జీవితంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని, అటువంటి కంటి చూపుకు సంబంధించిన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన పార్టీ నేతలను అభినందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి 150 మంది పరీక్షల నిమిత్తం హాజరు కావడం జరిగింది. వీరిలో 70 మంది కంటికి సంబంధించిన శస్త్ర చికిత్సలకు ఎంపిక అయ్యారని, వారికి సోమవారం కారంచేడు లోని ఎల్.వి. ప్రసాద్



నేత్ర వైద్యశాల యందు చికిత్సకు తీసుకువెళ్లడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.మరో 50 మందికి కళ్లజోళ్లు అవసరం ఉంటుందని, కావూరు వద్ద ఉన్న ఆసుపత్రి వద్ద వారికి మరోమారు పరీక్షలు జరిపి కళ్లజోళ్లు అందించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానుకొండ సత్యనారాయణ రెడ్డి, మానుకొండ సుధాకర్ రెడ్డి,మువ్వా రవీంద్రా రెడ్డి, మువ్వా రామిరెడ్డి, తాళ్ళ సుధాకర్ రెడ్డి, మానుకొండ శివారెడ్డి తదితరులుపాల్గొన్నారు.

# ప్రకృతిని ప్రేమిద్దాం... కాపాడదాం...

వినుకొండ, మేజర్ న్యూస్ భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందిద్దామని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు తెలిపారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం వినుకొండలోని నగరవనంలో జరిగింది. జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు నాటగా మరి కొంతమంది జిల్లా అధికారులు ఒక్కొక్కరు ఒక్కొక్క మొక్కలు నాటారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులంతా సహపంక్తి భోజనం చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఆగస్టు 30 నుంచి వన సమారాధన వరకు విస్తృతంగా మొక్కలు నాటాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారని జిల్లా కలెక్టర్ చెప్పారు.

అధికారులంతా వనంలో కొంత సమయం గడిపేలా కార్తీక వన సమారాధన నిర్వహించడం అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ అన్నారు. అధికారులంతా కార్యక్రమంలో పాల్గొన్నారని, తద్వారా మరింత ప్రత్యేకత



సంతరించుకుందన్నారు. మనకు, మన కుటుంబానికి, జిల్లా ప్రజలకు మంచి జరగాలని కార్తీక వన సమారాధన జరుపుకోవడం సంతోషదాయకమని జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ ప్రియ చెప్పారు కార్తీక వన సమారాధనలో ఒకరోజు చెట్ల కింద భోజనం చేయడం మంచి సంప్రదాయంగా కార్యక్రమాలు జరగడం శుభ పరిణామం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈగల్ పరిధిని విస్తృత పరచండి

## పౌర సంస్థల విజ్ఞప్తి




గుంటూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఎలైట్ యాంటీ - నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ ఫోర్స్ మెంట్ ( ఈగల్ ) పరిధిని విస్తృత పరిచి నాటు సారా, కల్తీ కల్లు, బెల్టు షాపుల పై ఉక్కు పాదం మోపాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీన గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి, మానవత కార్యదర్శి కె. సతీష్, నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్, సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, కోవిడ్ ఫైటర్స్ అధ్యక్షులు అల్లా బక్షులు పాల్గొన్నారు. రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లో నాటు సారా విచ్చలవిడిగా తయారవుతుందని, పేద ప్రజలు నాటు సారా తాగి అనారోగ్య పాలవుతున్నారని, యుక్త వయస్సులోనే వ్యసనానికి లోనైనా భర్తలు మరణిస్తుంటే వేలాదిమంది భార్యలు చిన్నవయసులోనే వితంతువులుగా మారుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలను ఆదాయ వనరుగా భావిస్తూ రాష్ట్ర బడ్జెట్లో అత్యధిక ఆదాయం చూపెడుతుందన్నారు. గత ఆరు నెలలుగా మద్యం దుష్ఫలితాలను వివరిస్తూ ఒక చిన్న ప్రచార కార్యక్రమం కూడా నిర్వహించలేదని పేర్కొన్నారు. వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ,రాష్ట్రంలో ప్రతి టోల్ గేట్ వద్ద బ్రీత్ ఎనలైజర్స్ ఉపయోగించి రాండంగా తనిఖీలు చేయాలని కోరారు. ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులలో వేలాది ఎకరాలలో గంజాయి సాగు అవుతున్న పరిస్థితిని నివారించడానికి ఒరిస్సా ,కేంద్ర ప్రభుత్వాల తో చర్చించి , సమైక్యంగా యుద్ధ ప్రాతిపదికన దాడులను నిర్వహించి గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించాలని, గంజాయిని పండించే వారికి ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలన్నారు. విదేశీ సిగరెట్లు, గుట్కాల పట్ల యువత ఆకర్షితులు కాకుండా చూడాలని, పబ్ ల సంస్కృతి మాదక ద్రవ్యాలకు ఊతం ఇస్తుందని వీటిపై ఈగల్ ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. మత్తు పానీయాల ప్రభావంతో యువత విచక్షణ కోల్పోయి హింస పెరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం అమ్మకాలను ఆదాయ వనరులుగా చూడకుండా ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను అన్వేషించాలన్నారు. ఐజి స్థాయి అధికారితో ఎంపిక చేసిన 450 మంది పోలీస్ యంత్రాంగంతో ఏర్పడిన ఈగల్ సంస్థ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పనిచేయాలని కోరారు. ఈగల్ ప్రకటించిన 1972 టోల్ ఫ్రీ నెంబర్ ను 24 గంటలు పనిచేస్తుందని, మత్తు పానీయాలపై ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు ఉండేటట్లుగా చూడాలని కోరారు.

## చిలకలూరిపేట అభివృద్ధికి కృషి..

### కొత్త పోస్టాఫీసు భవనానికి శంఖుస్థాపనలో కేంద్రమంత్రి పెమ్మసాని, ఎంపీలావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి.



చిలకలూరిపేట మేజర్ న్యూస్ చిలకలూరిపేట నియోజకవర్గంలో శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు , స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం పక్కన 2.60 కోట్లతో నిర్మించనున్న నూతన పోస్ట్ ఆఫీసు భవనానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఇటీవల కడప జిల్లా గండికోట అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించిన విధంగానే, రాజధాని అమరావతికి అతి సమీపంలో ఉన్న కొండవీడు కోటకు కూడా నిధులు కేటాయించి ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. దీనిపై పార్లమెంట్ సభలోనే స్పందించిన కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు.. కేంద్రం నుంచి నిధులు తెచ్చి కొండవీటి కోటను అభివృద్ధి చేసేందుకు తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్ బాబు, ఆర్డీవో మధులత, చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ఏపీ సర్కిల్ ప్రకాష్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.

## టెక్స్టైల్ పార్క్ ను సందర్శించిన.. కేంద్ర మంత్రి పెమ్మసాని



**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

చిలకలూరిపేట నియోజకవర్గంలో గోపాలవారిపాలెం గ్రామంలో వున్న టెక్స్టైల్ పార్క్ ను శనివారం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు , స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులు సహా కాటన్ ఆధారిత పరిశ్రమలన్నీ మూతపడుతున్నాయనీ, దేశంలో సగం మిల్లులు ఇప్పటికే మూతపడ్డాయని, మిగిలినవి కూడా నష్టాలను బాటలోనే నడుస్తున్నాయన్నారు. కేంద్రం కొంతమేర మద్దతు ధర పెంచినప్పటికీ పత్తి రైతులు కష్టాలు తీరడంలేదన్నారు. పత్తి మద్దతు ధర 7,500 చేసినప్పటికీ రైతులు సంతోషంగా లేదన్నారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి పెమ్మసాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్స్ టైల్ పార్క్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై

# గళమెత్తిన కౌన్సిలర్లు

### పట్టణ ప్రజలకు ప్రతి రోజూ త్రాగునీరు అందేలా చర్యలు : చైర్మన్ రఫాని



చిలకలూరిపేట, మేజర్ న్యూస్. పట్టణంలోని మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాలులో శనివారం మున్సిపల్ సాదారణ సమావేశంనిర్వహించారు. చైర్మన్ షేక్ రఫాని అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సాదారణ సమావేశం లో రఫాని మాట్లాడుతూ త్వరలోనే పట్టణ ప్రజలకు ప్రతి రోజూ త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అనునిత్యం ప్రజా సమస్యలపై సమీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రతి పనికి టార్గెట్లు నిర్ణయించి పూర్తి చేయాలని ఆదేశిస్తున్నారని వెల్లడించారు.ఈ దిశగానే పట్టణ ప్రజలకు ప్రతిరోజూ తాగునీరు సరఫరా చేయటానికి ప్రయత్నాలు తుది దశకు చేరుకున్నాయన్నారు.

సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు... పట్టణ మురుగు గణపవరానికి రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని వైసీపీ కౌన్సిలర్ వలేటి వెంకటేశ్వరరావు కోరారు.పట్టణంలోని ఎన్ఆర్టీ రోడ్డులో మంత్రి ఇంటి నిర్మాణం కోసం డ్రైన్ల స్వరూపాన్నే మార్చివేశారని, ఇందువల్ల పలుకాలనీలలో ముంపు సమస్య ఏర్పడిందని మున్సిపల్ టీడీపీ పక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు ఆరోపించారు. గతంలో మున్సిపాలిటీలో పనిచేసిన అధికారులు మాజీ మంత్రి ఇంటి నిర్మాణం కోసం డ్రైన్ల ను తొలగించారని, పూర్తి విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వైసీపీ కౌన్సిలర్ వడితే కోట్యానాయక్ మాట్లాడుతూ నరసరావుపేట రోడ్డులో డివైడర్లు ప్రారంభమయ్యే ప్రాంతంలో, టీడీపీ కార్యాలయం వద్ద తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, గతంలో తన కుమారుడ్ని సైతం రోడ్డు ప్రమాదం రూపంలో కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాలని కోరారు.

**సమస్యల అధ్యయనం.. సంతృప్తి సమాధాలు..**

కౌన్సిలర్లు అడిగిన ప్రతి ప్రశ్నకు మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు సమాధానాలు ఇచ్చారు. ప్రతి సమస్యపై అవగాహనతో కమిషనర్ ఇచ్చిన సమాధానాలు కౌన్సిల్ సభ్యులను సంతృప్తి పరిచాయి. గణపవరం వద్ద కాల్వ నిర్మాణానికి రూ. 25 కోట్లతో అంచనాలు తయారు చేసి పంపామని వెల్లడించారు. నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నామని, తాను విధుల్లో చేరిన తర్వాత 633 కట్టడాలపై టాక్స్ వేసి, రూ. 48లక్షలు వసూలు చేసినట్లు వెల్లడించారు. దీంతో అక్రమ కుళాయిల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. టిడ్కో గృహాల వద్ద పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించనున్నట్లు వెల్లడించారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి పెమ్మసాని



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ శనివారం ఉదయం చిలకలూరిపేట పట్టణంలోని కస్తూరిబాయ్ రోడ్డులో నూతనంగా సుమారు 2.3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే హెడ్ పోస్ట్ ఆఫీస్ భవన శంకు స్థాపన కార్యక్రమ ములో కేంద్ర కమ్యూనికేషన్స్ పట్టణాభివృద్ధి సహాయ మంత్రి శ్రీ. పెమ్మసాని చంద్రశేఖర్,, స్థానిక శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్ బాబు, ఆర్డీవో మధులత, చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ఏపీ సర్కిల్ ప్రకాష్, ఇతర స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అప్‌సైక్లింగ్‌తో ఆర్థిక వ్యవస్థకు ఊతం

## విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ముగిసిన జాతీయస్థాయి కాన్ఫరెన్స్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో అప్‌సైక్లింగ్ సహాయంతో ప్లాస్టిక్‌ను క్రియేటివ్‌గా మార్చి అధిక విలువ కలిగిన వస్తువులుగా తయారు చేయడం వలన పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, ఆర్థిక వ్యవస్థకు కూడా దోహదం చేస్తుందని ఐఐఎస్‌సీ బెంగళూరులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ సూర్యసారథి బోస్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, సెర్బ్ ఇండియా ఏఎన్ఆర్ఎఫ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో " ఫ్రాంటియర్స్ ఇన్ పాలిమర్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఎన్‌సీఎఫ్‌పీఎస్‌టీ–2024)" అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయస్థాయి కాన్ఫరెన్స్ శనివారం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐఎస్‌సీ బెంగళూరులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ సూర్యసారథి బోస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రీసైక్లింగ్ మరియు అప్‌సైక్లింగ్ వలన ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగించి సమీప ప్రదేశాలను శుభ్రంగా ఉంచే అవకాశం ఉందన్నారు.కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన పూణేలోని హెచ్ఈఎంఆర్ఎల్ డీఆర్‌డీవో సైంటిస్ట్–ఎఫ్ డాక్టర్ ఎస్.రాధాక్రిష్ణన్ మాట్లాడుతూ హై ఎనర్జీ మెటీరియల్స్‌లో రసాయన



సంక్లిష్టతలు గుణాత్మకంగా డిజైన్ చేయడం ద్వారా తక్కువ పరిమాణంలో ఎక్కువ శక్తిని విడుదల చేయగల సామర్థ్యం ఉంటుందని తెలియజేసారు. కంప్యూటర్ మోడలింగ్ మరియు సిమ్యులేషన్స్ ద్వారా మెటీరియల్స్ యొక్క స్వభావాన్ని అర్థం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. జాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లో భాగంగా నిర్వహించిన పలు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో పాటు నగదు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో వేలూరులోని తిరువల్లువర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ రీసెర్చ్ డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ప్రొఫెసర్, హెడ్ కే.దినకరన్, హైదరాబాద్‌లోని ఐఐసీటీ సైంటిస్ట్ డాక్టర్ కేఎస్ఎన్.రాజు, విశాఖపట్నంలోని ఐఐపీఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ గుప్త చందలూరి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని, ఎంపి కృష్ణదేవరాయులు చేతులమీదగా పేటలో

# హెడ్ పోస్ట్ ఆఫీస్ శంకుస్థాపన

**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

చిలకలూరిపేట తహసిల్దార్ కార్యాలయం వెనక వైపు ఉన్న పోస్ట్ఆఫీస్ స్థలంలో చిలకలూరి పేట ముఖ్య డాక్ ఘర్ భవన శంకుస్థాపన ( హెడ్ పోస్ట్ ఆఫీస్) కార్యక్రమంలో విశిష్ట అతిథిగా శాసనమండలి సభ్యులు మరి రాజశేఖర్ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ మన చిలకలూరిపేట పట్టణంలో పోస్ట్ ఆఫీస్ బిల్డింగ్ ని చాలా పెద్ద ఎత్తున సుమారు రెండున్నర కోట్లతో నిర్మాణం చేసుకోబోతున్నందుకు చాలా సంతోషమని అన్నారు.ఈ కార్యక్రమం కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేకర్,నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయులు చేతుల మీదగా ఈరోజు శంకుస్థాపన చేసుకున్న ఈ బిల్డింగు అతి త్వరలోనే నిర్మాణం పూర్తి చేసుకొవాలని కోరారు.చిలకలూరిపేట ప్రజలు పోస్ట్ ఆఫీస్ లో సరైన సౌకర్యాలు లేక చాలా సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈరోజు ఆ ఇబ్బందులన్నీ తీరిపోయే రోజు వచ్చింది. సత్వరమే నిర్మాణం పూర్తి చేసేలాగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



గుంటూరు, మేజర్ న్యూస్ ప్రభుత్వ, విశ్రాంతి ఉద్యోగుల కమ్యూటేషన్ కాలపరిమితి 15 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల 3 నెలలకు తగ్గించడం పట్ల ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం హర్షణీయం అనిఏపీజేఈఏ ఐక్యవేదిక చైర్మన్. చాంద్ బాష అన్నారు.శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయం నందు జిల్లా అధ్యక్షుడు చాంద్ బాష పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ, విశ్రాంతి ఉద్యోగులకు కమ్యుటేషన్ గరిష్ట కాలపరిమితి 15 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల 3 నెలలకు. తగ్గించడాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా ఐక్యవేదిక చైర్మన్ చాంద్ బాష స్వాగతించారు. దీనివలన రాష్ట్రంలో సుమారు గా 45 వేల మంది ప్రభుత్వ పించన్ దారులకు, విశ్రాంతి ఉద్యోగులకు మేలు జరుగిందని తెలిపారు. అలాగే భవిష్యత్తు లో రిటైర్మెంట్ (పదవి విరమణ) కాబోయే ప్రభుత్వ ఉద్యోగుల కు కూడా ప్రయోజనం చేకూరుతుందని , ప్రభుత్వ నిర్ణయం చాలా హర్షణీయం అని తెలిపారు. విశ్రాంతి ఉద్యోగులు, ప్రభుత్వ పించన్ దార్లు పట్ల ప్రభుత్వం ప్రకటన చేయడం వలన మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తాం

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు, మేజర్ న్యూస్**

శుక్రవారం గుంటూరు తూర్పు నియోజక వర్గములోని పలు వార్డుల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మొహమ్మద్ నసిర్, ఉదయం 6 గంటలకె నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే నసిర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ఒక రోజు ముందే పెన్షన్ నగదు అందుకునేటప్పుడు లబ్ధిదారుల ముఖంలో ఆనందం



చూస్తుంటే తమ ఎంతో సంతోషంగా ఉంది. గుంటూరు తూర్పు నియోజకవర్గ వ్యాప్తంగా సాయంత్రానికల్లా 98 శాతం పింఛన్లు పంపిణీ పూర్తయినయని నసీర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్ ముప్పరపు భారతి, చిట్టా బత్తిన చిట్టిబాబు, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, బాబురావు, గాజుల రమేష్, నాయుడు మధు, రాచకొండ లక్ష్మయ్య, బొంతల సాయిబాబు, మాధవరావు, కొక బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ లో 6 వ స్థాయి సంఘ సమావేశం

గుంటూరు, మేజర్ న్యూస్ జిల్లాస్థాయి 6వ సాంఘిక సంక్షేమ స్థాయి సంఘ సమావేశం గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో "షెడ్యూల్ కులాల, షెడ్యూల్ జాతుల, వెనకబడిన తరగతుల, వికలాంగుల సంక్షేమం, సాంస్కృతి కార్యక్రమంలు, మరియు మైనార్టీ సంక్షేమ ము సమావేశం చైర్ పర్సన్ బత్తుల అనురాధ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సి. కరుణ (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్), జడ్పిటిసిలు మల్లు స్వామి (మాచర్ల), అన్నపూర్ణ, విజయలక్ష్మి, షేక్ షఫీలు హాజరయ్యారు, దుగ్గిరాల, శావల్యాపురం, వట్టిచెరుకూరు లకు చెందిన జడ్పిటిసిలు హాజరు కాలేదు.

సమావేశంలో సాంఘిక/గిరిజన/బిసి/మైనార్టీ సంక్షేమ శాఖ/గృహనిర్మాణ శాఖ/సమాచార సంబంధాల శాఖ అధికారులు హాజరై జిల్లాలో ఆయా సామాజిక వర్గాలకు అందుతున్న నిధులు, జరుగుతున్న అభివృద్ధి, పిల్లల సంక్షేమం, వారికి అందుతున్న నిధులు గురించి వివరించారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ




డిప్యూటీ డైరెక్టర్, పల్నాడు జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, పల్నాడు జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ తరపున, బీసీ సంక్షేమ శాఖ, పల్నాడు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు తదితరులు హాజరయ్యారు. సమావేశంలో ఆరవ స్థాయి సంఘం లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బత్తుల అనురాధ కు అధికారులంతా కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు కొన్ని సంక్షేమ పథకాలు త్వరలో రానున్నాయని వాటిని వచ్చిన తర్వాత

### బాల్య వివాహాలు అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**- పిడుగురాళ్ళ కోర్టు సివిల్ జడ్జి మురళి గంగాధరరావు**

పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ : సమాజంలో బాల్య వివాహాలను అరికట్టాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, పిడుగురాళ్ళ కోర్టు సివిల్ జడ్జి ఎం మురళి గంగాధరరావు అన్నారు. పిడుగురాళ్ళ పట్టణంలోని లెనిన్



నగర్ కార్డ్స్ స్కూల్లో ఏర్పాటు చేసిన బాల్య వివాహ మాత్రు భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్జి మురళి గంగాధరరావు ప్రసంగించారు. ఈ సదస్సుకు కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.హెచ్.ఆర్.సి. కమిటీ అధ్యక్షులు టి.సెవిరిబాబు, డాక్టర్ సుభాని, ఆర్బి శ్రీనివాసబాబు, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు దేగల.అబ్రహం ,మాజీ కౌన్సిలర్ చిలకా.చిన్నా, ఎమ్ఐ హనుమంతరావు, పి.లత, పి.దయ మని, వై.సునీత, రహీమ్, దళిత సేవాదల్ టి.చందు, ఇసరం.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.